प्रेस प्रकाशनी PRESS RELEASE

भारतीय रिज़र्व बैंक
RESERVE BANK OF INDIA

वेबसाइट : www.rbi.org.in/hindi
Website : www.rbi.org.in
ई-मेल/email : helpdoc@rbi.org.in

संचार विभाग, केंद्रीय कार्यालय, शहीद भगत सिंह मार्ग, फोर्ट, मुंबई-400001
Department of Communication, Central Office, Shahid Bhagat Singh Marg, Fort, Mumbai-400001 फोन/Phone: 022- 22660502

**తేదీ: 30/11/2023**

# ఒడిషా రాష్ట్రం లోని బాలాసోర్ నందలి "ది బాలాసోర్ భద్రక్ సెంట్రల్ కోఆపరేటివ్ బ్యాంక్ లిమిటెడ్" పై అపరాధ రుసుమును విధించిన భారతీయ రిజర్వ్ బ్యాంక్.

"కంపెనీల జమల సమాచార సభ్యత్వము" నకు సంబంధించి భారతీయ రిజర్వ్ బ్యాంక్ జారీ చేసిన మార్గదర్శకాలకు విరుద్ధంగా ప్రవర్తించిన కారణం వల్ల ఒడిషా రాష్ట్రం లోని బాలాసోర్ నందలి "ది బాలాసోర్ భద్రక్ సెంట్రల్ కోఆపరేటివ్ బ్యాంక్ లిమిటెడ్" మీద భారతీయ రిజర్వ్ బ్యాంక్ 07-11-2023 తేదీన విడుదల చేసిన ఉత్తర్వుల ప్రకారం రు. 50,000/- (ఏభై వేల రూపాయలు మాత్రమే) అపరాధ రుసుమును విధించింది. కంపెనీల జమల సమాచారం (నియంత్రణ) చట్టం 2005 లోని 25(1) (iii) మరియు 23(4) విభాగాలలోని నిబంధనలకు అనుగుణంగా భారతీయ రిజర్వ్ బ్యాంక్ తనకు సంక్రమించిన అధికారాలను ఉపయోగించుకొంటూ ఈ అపరాధ రుసుమును విధించింది.

నియంత్రణ సమ్మతిలో జరిగిన లోపాల ఆధారంగా ఈ చర్య తీసుకోబడింది. అంతే కానీ బ్యాంకు యొక్క ఖాతాదారులు జరుపుతున్న లావాదేవీలు, ఒప్పందాలపై ఈ చర్య ఎటువంటి ప్రభావము చూపాదు.

**నేపధ్యం**

ఈ బ్యాంకు యొక్క ఆర్థిక స్థితిగతులపై 31-03-2022 తేదీన వ్యవసాయ మరియు గ్రామీణాభివృద్ధి జాతీయ బ్యాంకు (నాబార్డ్) చట్ట బద్ధమైన విచారణ జరిపింది. విచారణ నివేదిక మరియు తత్సంబంధిత అన్నీ నివేదికలను కూలంకషంగా పరిశీలించిన మీదట ఈ బ్యాంకు కంపెనీల సమాచారాన్ని అప్ లోడ్ చేయడంలో విఫలమైనట్లు నిర్ధారించింది. ఈ కారణంగా బ్యాంకుపై తగిన చర్య ఎందుకు తీసుకొనకూడదో వివరించ వలసినదిగా ఒక నోటీసును జారీ చేసింది.

ఈ నోటీసుకు బ్యాంకు వారు పంపిన ప్రత్యుత్తరము, దాఖలు పరిచిన అదనపు సమాచారము మరియు మౌఖిక సమర్పణల ఆధారంగా ఈ బ్యాంకు భారతీయ రిజర్వ్ బ్యాంక్ రూపొందించిన మార్గదర్శకాలకు విరుద్ధంగా ప్రవర్తించినట్లు నిర్ధారించి బ్యాంకు పై అపరాధరుసుమును విధించింది.

**(యోగీష్ దయాళ్)**
ముఖ్య నిర్వహణ అధికారి

పత్రికా విడుదల: 2023-2024/1381